మంగళవారం 4 అక్టోబరు 2016

EENAD
4-10-16




విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు

## ప్రాంగణ ఎంపికల్లో 33 మందికి ఉద్యోగాలు

**పొన్నూరు:** అరవిందో ఫార్మశీ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో తమ కళాశాలకు చెందిన 33 మంది విద్యార్థులు ఎంపికైనట్లు చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు సోమవారం వెల్లడించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించడంతోనే మంచి ఫలితాలు సాధించామన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయులు అభినందించారు.

## ఉద్యోగాలు సాధించిన విజ్ఞాన్ ఫార్మశీ విద్యార్థులు

**గుంటూరు(విద్య):** ప్రముఖ ఫార్మా కంపెనీ అరబిందో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విజ్ఞాన్ ఫార్మశీ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పీ. శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి 117 మంది విద్యార్థినీ విద్యార్థులు వడ్లమూడిలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరయ్యారని పేర్కొన్నారు. వారిలో 33 మంది ఉద్యోగాలు సాధంచినట్లు తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్ష, ఉపాధ్యక్షులు డాక్టర్ లావు రత్తయ్య, శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

ANDHRA JYOTHI
4-10-16




ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు

# విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థుల ప్రతిభ

## 33 మందికి కార్పొరేట్ కొలువులు

చేబ్రోలు : ఉద్యోగాల సాధనలో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో శని, ఆదివారాల్లో ప్రముఖ ఫార్మా సంస్థ అరబిందో ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయా కళాశాలల నుంచి 117 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని పేర్కొన్నారు. విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి 33 మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను విజ్ఞాన్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు లావు రత్తయ్య, లావు శ్రీకృష్ణదేవరాయలు, కళాశాల సిబ్బంది అభినందించారు




విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు

SAKSHI
4-10-16